1. పేరు: సమ్మి. వెంకటరావు.

పాఠశాల: గురుకుల పాఠశాల (ఎస్. ఎమ్. పురం).

జిల్లా : శ్రీకాకుళం (పొందూరు).

నా గురించి: నేను అప్పయ్య, చిన్నమ్మడు అను పుణ్యదంపతులకు 10-06-1993 న. శ్రీకాకుళం జిల్లాలోని. ఖాదీవస్త్రాలకు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పొందూరు గ్రామములో జన్మించితిని. నాన్న కుల పెద్ద. బహుశా, అందువలన నేనేమో నాయకత్వపు లక్షణాలను పుణికిపుచ్చుకున్నాను పుట్టుకతోనే. నాకు ముగ్గురు అక్కలు, ఒక అన్నయ్య. దురదృష్టపు శాత్తు. ఆస్తులన్నీ అమ్మాల్సిరావడం వలన అక్కవాళ్ళ పెళ్ళిళ్ళ కోసం మేము తూర్పుగోదావరి జిల్లాలో పనినిమిత్తం చాలా కాలం ఉన్నాము. అన్నయ్య 6వ తరగతి తరువాత చదువు ఆపేశాడు. ఆర్థిక పరిస్థితుల వల్ల నాన్న ఎవరిని చదివించలేకపోయేవాడు, నన్ను తప్ప. నన్ను చిన్నప్పటినుండి, ఇప్పటివరకూ ఏ లోటు లేకుండానే పెంచుతున్నారు. నేను 1-4 వ తరగతి వరకు పొందూరు. ప్రాథమిక పాఠశాల నెం. 3, తరువాత 5-10 వరకు ఎస్. ఎమ్. పురం. ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో పూర్తి చేసినాను.

~~ఆ~~ పది సం,,లో (1-10 వ తరగతి వరకు) నేను ఎన్నో సాధించాను. 7 వ తరగతిలో 571. జిల్లాలో ద్వితీయ ర్యాంకు, 10 వ తరగతిలో 562 మార్కులు, చెస్, వ్యాసరచన, కలెక్టరు గారి దగ్గరనుంచి, గ్రామ ప్రజా ప్రతినిధి వరకు ఎంతో మందితో ప్రశంసలు, ఇంకా ఎన్నో........

కానీ ఇవేవీ, నా భవిష్యత్తు చదువుల గురించి

భయంతో కూడిన ఆలోచనల నుంచి నన్ను బయటపెట్టలేక పోయాయి (ఒక్కటి తప్ప). అదే ప్రజ్ఞామణికి ఫౌండేషనుతో ప్రవేశము.

★ ప్రజ్ఞామణితో చేరిక, 'ప్రజ్ఞామణితో నా అనుబంధం, అనుభవాలు నాలో వచ్చిన మార్పులు.

చేరిక: నేను ప్రజ్ఞామణిలో మే, 19, 2008 న చేరాను. ప్రజ్ఞామణిలో మణులకే చోటు. "మన్నిం మట్టి బెడ్డలను ఐనా, మిగతా మణుల కాంతులతో మణివలె ప్రకాశిస్తూ, మణిలా మారే సహాయకారం," ఎవరని విడులు కుంటారు చెప్పండి. ఇతరులు దోచలేని సంపద 'విద్య'ను ~~[illegible]~~, ప్రతిభగల పేద విద్యార్థులకు అందించాలనే సంకల్పాని మరో రూపమే. ~~ఈ~~ ప్రజ్ఞామణి ఫౌండేషన్. దీనిలో చేరడం, నా జీవితానికి చాలా మేలు చేసింది.

అనుబంధం: ప్రజ్ఞామణితో నాకున్న అనుబంధం విడదీయరానిది (ప్రస్తుతానికి 2008-2010, ~~ఈ~~ రెండు విద్యాసం॥లో దీని సేవలు పూర్తిగా వినియోగించుకున్నాను. ప్రజ్ఞామణితో అనుబంధం మరువరానిది. ప్రజ్ఞామణితో అనుబంధం, నా జీవితంలో ఎన్నో నేర్చుకోవడానికి, ఎన్నో కొత్త అనుభవాలకు, నాలో ఎన్నో మార్పులకు కారణభూతమయింది.

(2) "ప్రేమ మణి" గురించి

ఇతరులు దోచలేని సంపద -విద్య- ను ప్రతిభ గల పేద విద్యార్థులకు అందించాలనే సంకల్పానికి మరో రూపమే "ప్రేమ మణి ఫౌండేషన్".

→ ఎంపికయిన విద్యార్థులకు, ఉత్తమ ప్రయివేటు కళాశాలలో ఉచిత ప్రవేశం.
→ ఉచిత విద్య. భోజన వసతులు.
→ నాయకత్వపు లక్షణాలను పెంపొందించుటకు, అనుభవజ్ఞులైన గొప్ప వ్యక్తులతో మార్గదర్శకాలు, సూచనలు ఇవ్వబడును
→ నగరంలో చారిత్రక ప్రదేశాలు చూపించడం.
→ వివిధ ప్రజాసేవలలో పాలు పంచుకోవడము.
→ ఆంగ్ల మరియు కంప్యూటర్ కోర్సులలో శిక్షణ.
→ వివిధ అంశాలపై పరిపక్వత కొరకు వారాంతరాల్లో వక్తృత్వ పోటీలు.

ఇక్కడికి రాక ముందు నాకు ఆంగ్ల భాషలో మాట్లాడటం సరిగ్గా రాదు. వివిధ ముఖ్యమయిన అంశాలపై అవగాహన కూడా లేకుండె. కంప్యూటర్ గురించి అంతగా తెలియదు. లోకంలో వివిధ వ్యక్తుల ప్రవర్తన గురించి తెలిసేది కాదు.

వెంకటలక్ష్మి. నెల్లి

## వ్యక్తిత్వ వికాసం - మార్పులు - నేను నేర్చుకున్నవి :

ఇక్కడికి వచ్చాక నేను నన్ను ఒక మనిషిగా నిర్మించుకున్నాను. (బతుకంటే మన కోసం మనము కాదని, అందరి కోసము మనమనే భావన నాలో నెలకొన్నది. నలుగురించి ఆలోచించే తత్వం నాకలవాటయింది. ఇతరులకు సేవ చేయాలనే ఆలోచన కల్పింపబడింది. ఆ సేవలో ఉండే అనుభూతి తెలిసొచ్చింది. ఇప్పుడు ఒక మంచి వ్యక్తిగా తోటివారి అభిప్రాయాలను గౌరవించడము, మంచివైతే అంగీకరించడము, ఆచరించడము నేర్చుకున్నాను. ఇతరుల కష్టాలలో పాలు పంచుకోగలను. వారికి సహాయము చేయగలను.

ఇక్కడికి వచ్చాక నా మనోధైర్యము 100% వృద్ధి చెందినది. నాలో తప్పు చేశాననే భావన లేనంత వరకు నేను దేనికి తలవగ్గను. అనుకున్నది సాధించాలనుకున్నప్పుడు దానికై చేసే ప్రయత్నాలలో లోపాలు చాలా వరకు సవరించుకున్నాను, సవరించుకోగలుగుతున్నాను. కార్పొరేట్ కళాశాలలో చదవాలన్న నా కోరిక నెరవేరింది.

(3) నాయకత్వపు లక్షణాలలో వృద్ధి:

నేను 1-10 వ తరగతి వరకు, ప్రస్తుతం కూడా నాయకుడిగానే నా వంతు కృషి చేస్తున్నాను. కాని అప్పటి నాయకుడికి, ఇప్పటి నాలో నాయకుడికి చాలా తేడా వుంది. నేను ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ అవ్వాలనేది నా కోరిక. దానికి ఇక్కడ చాలా విధాలుగా, చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇన్నాళ్ళు నాకది కోరిక మాత్రమే కాక ఇప్పుడు నాకది జీవిత గమ్యం. తప్పకుండా సాధిస్తాననే నమ్మకముంది నేను కలెక్టరు అయ్యేవరకు ఎటువంటి ఆపదలొచ్చినా, ఎన్ని అడ్డంకులు వచ్చినా నా లక్ష్యమునుండి మార్చుకోను.

ఇక్కడికి వచ్చాక రాజకీయం బాగా వంటబట్టింది. ఒక నాయకుడిగా నెగ్గాలంటే ఎటువంటి వ్యూహాలు, మేనిఫెస్టో ఉండాలో ఊహించగలను. ఒక నాయకుడిగా విలువలతో ఎలా మెలగాలో నేర్చుకున్నాను. నాయకుడైతే ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవాలో, వాటినుండి బయట పడటమెలాగో కూడా నేర్చుకున్నాను.

10 వ తరగతికి ముందు ఏదైనా అవకాశం దొరికితేనే చదవాలనుకునేవాడిని. కాని ఇప్పుడు చదువు కోసం నేనే అవకాశాలను వెతుకునే కెపాసిటీ పెరిగింది.

వెంకటరావు. నన్ను.

తలరాతను నమ్మే ధోరణిలో నుండి, నా తలరాతకు నేనే విధాతననే విషయమును నేను దృఢంగా సమర్థించే స్థాయికి ఎదిగాను. ఎంతో మంచి వ్యక్తుల మనస్తత్వాలు ఇక్కడ చదివాను. అవి చాలు జీవితములో ముందుకు సాగడానికి.

నేను చదువు విషయములో వెనుకబడలేదు కానీ మార్కుల విషయంలో వెనుకబడ్డాను. దాని గురించి విశ్లేషించాను. అంతా నా మంచికే అనుకుంటూ ఊరుకున్నాను. ఇవే మార్కులు (తక్కువ మార్కులు) ఓ మూడు సంవత్సరాల క్రితం వెలువడితే వెంకటరావు ఇప్పటికి ఉండే వాడు కాదు. ఎందుకంటే అప్పటికి నాకు తెలిసిన జీవితం అంటే చదవటం, మార్కులు సంపాదించటం. కాని ఇప్పుడు ఆ ధోరణిలో కాదు. నేను కొత్తగా కెరటం గురించి ఇక్కడ నేర్చుకున్నాను. "క్రిందికి పడ్డది కాదు, పడి లేచేదని".

దేవుడి మీద నాకు నమ్మకం పెరిగింది.

అలాగే దేవుడే, చాలా మంచి మనుషుల రూపంలో భూమిపైనే ఉన్నాడని తెలిసింది. వారిలో

(4) చాలా మందిని ప్రత్యక్షముగా చూశాను. వారిని చూశాకే, నాలో సేవాతత్పరత (సేవాభావం) పెరిగిందనేది నిజము.

ఇప్పుడు నేను ఇంగ్లీషులో మాట్లాడగలను. కంప్యూటర్ గురించి చాలా విషయాలు తెలుసుకున్నాను. ఇంటర్నెట్ వాడకం బాగా తెలుసు. అది చాలు వింగతా చాలా విషయాలు తెలుసుకోవడానికి.

లోకజ్ఞానం చాలా పెరిగింది. ఎవరితో ఎలా ప్రవర్తించాలనేది బాగా తెలిసొచ్చింది. మనిషికి ఎంత ధనం, చదువు ఉన్నా అణకువతోటి ఉండాలనే భావం ఇక్కడి వారిని చూసి నేర్చుకున్నదే.

నాలో ఉన్న నెగెటివ్ థింకింగ్ పోయింది. ఎక్కువగా పాజిటివ్‌గా ఆలోచిస్తున్నాను. ఈ ఫౌండేషన్ ఏ లక్ష్యాన్ని సాధించుట కొరకైతే ~~నన్ను~~ నాకు ఇక్కడ స్థానం కల్పించిందో, ఆ లక్ష్యాన్ని నేను ఛేదిస్తాననే నమ్మకముంది. ఈ ఫౌండేషన్ కలలు కంటున్న ఉత్తమ నాయకురాలిలో నేనూ ఒకదాన్ని కాగలను.

వెంకటరావు - నమ్మి.

ఇక్కడి స్నేహితులనుండి చాలా నేర్చుకున్నాను. కుల, మత, జాతి, ప్రాంతీయ విభేదాలు మా మనసులో చోటు లేదు. అందరి లక్ష్యం ఒక్కటే 'సమసమాజ స్థాపన'. అందరి భావనా ఒక్కటే 'తోటివారికి సేవ చేయడం'. ఇక్కడ మాకు తల్లి, తండ్రి అన్నీ మా జగన్మోహన రావు సార్ గారి కుటుంబమే. వాళ్ళతో పాటు. వారికి 30 మంది పిల్లలం. ఇంత పెద్ద ఉమ్మడి కుటుంబం నుండి ఎంత నేర్చుకోవచ్చో చెప్పనవసరము లేదు.

నిజం చెబుతున్న, సంసారిక జీవితం గురించి కూడా చాలా తెలిసొచ్చింది. ఉమ్మడి కుటుంబంలో ఉండే గొప్పతనం, కలుపుగోలుతనం, లాభాలు కూడా నేర్చుకున్నాను

డబ్బు జీవితములో ఒక భాగమేనని, డబ్బే జీవితము కాదని తెలిసింది. దాన్ని ఎలాగైనా సంపాదించ వచ్చు కానీ, దాన్ని ఒక గొప్ప మార్గములో సంపాదించు దములోనే మన జీవితానికి సార్ధకత లభిస్తుందని తెలుసుకున్నా చమురు వ్యక్తి విలువ బాగా తెలిసింది.

వెంకటరావు. నమ్మి.

రాత్రకు రాయలేనివి - ఊహకు అందనివి
రాసినా తీరనివి - చెరిపినా చెరగనివి
మరల రానివి - మరపు రానివి
ఎన్నో కార్యాలు - ఎన్నో అనుభవాలు
ఎన్నో అనుబంధాలు - ఎన్నో అనుభూతులు
ఏమని రాయను - ఎంతని రాయను

~~ఈ~~ జీవితానికి ఒక ముఖ్య లక్ష్యం
చెప్పిండి. దాని కోసం వివిధ మార్గాలు తెలిసాయి, తెరిచాయి.
వాటిని చేరువవుతానికి దృఢ సంకల్పం, దృఢ నిశ్చ
యంతో ఉన్నాను. అంతకన్నా ~~ఈ~~ జీవితానికి
ఏం కావాలి .... ఇంకేం కావాలి.
ఇంతగా ఎక్కడని చెప్పుకోగలను
- ఎవరని చెప్పగలను.

స్వార్థపూరిత భావనలతోకూడిన, సామాజిక
అసమానతలతో అతలాకుతలం అవుతున్న ఈ
ప్రపంచములో సమసమాజ స్థాపనే లక్ష్యముగా,

"చక్రి" ధారిని చక్రములుగా ధరియించి,
"జగన్నాథుని" రథసారథిగా కలిగి,
"విజయలక్ష్మి" కటాక్షములో వెలసిన
ఓ ప్రసా "మణి"......

నీ యొక్క శక్తి వంతమయిన. ప్రకాశవంత
మయిన మణికాంతులు ఈ ప్రపంచ నలుమూలలా
విరాజిల్లి. మట్టిలో మాణిక్యాలను వెలికితీసి,
ఉన్నత పౌరులుగా, ఉత్తమ నాయకులుగా
తీర్చిదిద్దుగాక!

జై హింద్.

నమ్రు. వెంకటరావు.